2. మద మత్సరమ్ములు మెండై – నాదు – మది నాక్రమించెను నిండై = సదయుండ నీ దివ్య – సర్వాజ్ఞలన్ మీరి – విదితముగఁ బాపముల్ – వేడ్కను జేసితి ॥శరణు॥

3. మోసంబులోఁ జిక్కి చాల – నేను – దోసంబు చేసితినిల = యేసు నాధుని సిలువ – నేమాత్రమైన నే – నాసతోఁ జూడని – యన్యాయ పరుఁడను ॥శరణు॥

4. నెమ్మ దించుక యైన మదిలో – లేక – గ్రమ్ముకొని యఘము నా యెదలోఁ = ద్రిమ్మరినై భువిన్ – దిరిగి వేసారఁగ సమ్మతము దొరక దో – సర్వేశ నీకంటె ॥శరణు॥

5. నా తండ్రి యో యేసునాధా – నిన్ను – ఘాతఁజేసిన దేనుగాదా = నీతిమాలిన పాప – నీచుఁడన్ దుష్టుఁడన్ – నా తప్పు క్షమియించి నన్నేలి రక్షించు ॥శరణు॥

6. కడుదయా శాంతస్వభావా – నన్ను – దడవుజేయక యేలుకోవా = యొడబడి కుజనులకై – యోర్చియలసటను – బడి జీవమిడిననా – ప్రాణ రక్షక కావు ॥శరణు॥

– మిక్కిలి సమూయేలు

## 425 *Master, speak, Thy servant hearth*

1. నాధా! సముయేలు రీతి
నీ యామోద శబ్దము
సేవకుఁడ నైన నన్ను
నాతో డాలకింపనీ
నాతో నీవేమందువో
నే నాలించువాఁడను.

2. నీ మాట గ్రహించునట్లు
దానిఁ దేటపర్చుము
నిన్ను వెంబడించునట్లు
నిబ్బరింపఁ జేయుము
నేను నీదు గొఱ్ఱెను
'బండ నీడలో మేపు'

3. నేను స్వల్పశిష్యుడను –
నన్ నిరాకరింపకు
నిన్నాలింప నెంత యాశ
నీ వెఱింగి యుందువు
ఆత్మ యక్కరల్ తీర్చు
ధన్యుఁడన్ నే నౌదును

4. నాధా, నీ శబ్ద మాలింప
నన్ను సిద్ధపర్చుము
నీదుమాట లక్ష్య పెట్టి
నిత్యసేవఁ జేయనీ
నాతో నీవేమందువో
నే నాలించువాఁడనే.

–ఫ్రాన్సెస్ రిడ్లీ హవర్గల్
అను : ఎచ్. హెన్రీ డేవిడ్



## 426 *Down in the valley*

1. నా రక్షకుని వెంబడింతు నన్నిటన్
ఘోరమైన కొండలైన జంకొందను
సురక్షితంబుగాను నేను వెళ్లుదున్
బరమ కిరీట మొందువరకు.
॥యేసున్ నేను ఎన్నఁ డెన్నడును
ఆసతో నన్నిటన్ వెంబడింతును
భాసురంబౌ ప్రభు వెంట కన్నుల్
మూసికొని యెక్కఁడేని వెళ్లుదున్॥

2. నా యేసు తోడ వెళ్లుచుందు
నెల్లడన్
ప్రయాసమైన లోయలైన భయ
పడన్
దయఁ జూపు యేసు నన్ను వెం
డించుచో
భయ మేల భువనంబులోదగన్

3. నా కాలమెల్ల యేసునందునమ్ము
దున్
భీకరంపు వార్ధియైన నేదాటుదున్
నా కర్తతోడ నెందునైన నేగుదున్
నాక మెక్కితండ్రి ఁ చువరకున్.

–విలియం ఆర్‌కట్ కషింగ్
అను :ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు పామర్

## 426 *I need Thee every hour*

1. యేసూ, నా ప్రభువా,
నీ ప్రేమ లేకున్న
నా యాత్మ కేదియు
విశ్రాంతి నియ్యదు.
॥ఒక్కొక్క గంట నేను
నిన్నాశించుకొందు
నీ యాశీర్వాద మిమ్ము
నా రక్షకుఁడా॥

2. యేసూ, రేబగుళ్లు
నా యొద్ద నుండుము
నాతో నీవుండిన
నే భయ ముండదు.

3. సుఖంబుఁ బొందఁగా
నిన్నే యాశింతును
దుఃఖంబు నొందఁగా
నీవే శరణ్యము.

4. నీ మార్గమందున
నే నడ్వ నేర్పుము
నీ మాట చొప్పున
నన్నున్ దీవించుము.

5. నిన్నే యాశింతును
యేసూ, నా ప్రభువా
నీవంటి వాఁడనై
నన్నుండఁ జేయుము.

– ఏనీ షెర్‌వుడ్ – హాక్స్
అను : బక్నార్డ్ లూరాఫ్